TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 360 | బుధవారం 15 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




### ఆ ఐదు దేశాలూ మాకు

## నష్టపరిహారం చెల్లించాలి

### ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ..

తమపై దాడులు చేయడంలో అమెరికా-ఇజ్రాయెల్‌కు సహకరించిన ఐదు అరబ్ దేశాలు నష్టపరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఇరాన్ రాయబారి, శాశ్వత ప్రతినిధి అమీర్-సయీద్ ఇరావానీ తాజాగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలి అధ్యక్షుడు జమాల్ ఫరేస్ అల్-రోవాయిలకు లేఖలు రాశారు.

2



### పెరిగిన కార్ల వినియోగం..

## ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం

భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.

2



2

### భారతదేశం

## ముక్కలవ్వలేదంటే అంబేడ్కర్ కారణం: హరీశ్ రావు..

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలున్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈరోజు(మంగళవారం) అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు



### కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం

### దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు

### మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం

### సీఎం రేవంత్ రెడ్డి

లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడు తూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు.



వార్త 2లో

### కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు

## సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్

బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు.

2



### ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

## కుట్రలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు.

2



## సిఎం పదవికి నితీష్ కుమార్ రాజీనామా..

బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. గవర్నర్ కు నితీష్ కుమార్ మంగళవారం తన రాజీనామా లేఖను అందజేశారు. 21 ఏళ్ల పాటు నితీష్ కుమార్ సిఎం



పదవిలో కొనసాగారు. నితీష్ కుమార్ రాజీనామాతో కాసేపట్లో బీహార్ కొత్త సిఎం పేరు ప్రకటనున్నారు. సిఎం రేసులో సామ్రాట్ చౌదరి, నిత్యానంద, రేణుదేవిలు ఉన్నారు. కాగా, నితీష్ ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో సిఎం పదవి నుంచి తప్పుకున్నారు.

### యుద్ధంతో రూ.25 లక్షల కోట్ల

## నష్టం: ఇరాన్

అమెరికా-ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంతో తమకు రూ.25 లక్షల కోట్ల నష్టం జరిగినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా ఎక్కువే నష్టం ఉండొచ్చని తెలిపింది. దాడులకు బాధ్యులైన దేశాల నుంచి నష్ట పరిహారం కోరతామని ప్రకటించింది. కాగా.. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాదాపు 40 రోజులపాటు యుద్ధం జరిగింది. యుద్ధం మొదటి రోజే.. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందాడు. ఆయనతోపాటు పలువురు ఉన్నతాధికారులు కూడా ప్రాణాలు కోల్పోయారు. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఇరు దేశాల దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఇటీవల ట్రంప్ పిలుపుతో ఇరాన్ షరతులతో కూడిన కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిన సంగతి తెలిసిందే.



2 లో..



## అంబేడ్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు: కేటీఆర్

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

### కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్య
### దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
### మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం
### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడు తూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.

#### ఓర్వలేకపోతున్నారు...

గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ



నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు.

#### తప్పులు సరిదిద్దుతూ పాలన...

పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ( ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## ఆ ఐదు దేశాలూ మాకు నష్టపరిహారం చెల్లించాలి

### ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తమపై దాడులు చేయడంలో అమెరికా–ఇజ్రాయెల్‌కు సహకరించిన ఐదు అరబ్ దేశాలు నష్టపరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఇరాన్ రాయబారి, శాశ్వత ప్రతినిధి అమీర్–సయీద్ ఇరావానీ తాజాగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలి అధ్యక్షుడు జమాల్ ఫరేస్ అల్–రోవాయిలకు లేఖలు రాశారు.అమెరికా–ఇజ్రాయెల్‌కు సహకరించిన బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, జోర్డాన్‌ల నుంచి తమకు నష్టపరిహారం ఇప్పించాలని ఐక్యరాజ్యసమితికి సయీద్ ఇరావానీ విజ్ఞప్తి చేశారు. కొన్ని గల్ఫ్ దేశాలు అమెరికాకు సహాయం చేశాయని, తమ భూభాగం, గగనతలం ఉపయోగించుకునే అవకాశం ఇచ్చినట్లు ఇరాన్ ఆరోపించింది. ఆ అరబ్ దేశాల వల్లే ఇరాన్‌పై దాడులు జరగడానికి వీలైందని, ఈ కారణంగా ఆ దేశాలు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ డిమాండ్‌తో గల్ఫ్ దేశాలు, ఇరాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించే అవకాశం కనబడుతోంది. ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితి మరింత సంక్లిష్టం అవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే తమ ఆరోపణలను ఇరాన్ అంతర్జాతీయ చట్టాల ప్రకారం నిరూపించాల్సి ఉంటుంది. యుద్ధంలో ఆయా దేశాల ప్రత్యక్ష లేదా పరోక్ష పాత్రను సాక్ష్యాలతో సహా చూపించాల్సి ఉంటుంది. లేకపోతే ఈ డిమాండ్ అమలు కావడం దాదాపు అసాధ్యం.

## కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్

ఖమ్మం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.

#### కాంగ్రెస్‌ది ప్రధాన పాత్ర..

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం ఈరోజు(మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

## పెరిగిన కార్ల వినియోగం.. ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా ఐటీ హబ్‌లైన రాయదుర్గం, ఖాజాగూడ, బయోడైవర్సిటీ జంక్షన్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు.

#### రాయుదర్గంలో ట్రాఫిక్ జామ్...

రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ జంక్షన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు, గెలాక్సీ బై ఆరో రియాల్టీ ప్రాంతాల్లో నిరంతరాయంగా ట్రాఫిక్ జామ్ కొనసాగుతోంది. ఐటీ ఉద్యోగులు, టెక్ కంపెనీలు, షాపింగ్ మాల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో వాహనాలు భారీగా క్యూ కడుతున్నాయి. అటు.. హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

## మహిళలకు రూ.2 వేలు, ఫ్రీ ఎల్పీజి సిలిండర్లు.. బిజెపి హామీల వర్షం

చెన్నై: తమిళనాడులో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హామీల వర్షం కురిపించింది. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడితే.. మహిళలందరికీ నెలకు రూ. 2,000 చొప్పున సహాయం అందిస్తామని.. ఉచిత ఎల్పీజి సిలిండర్లు ఇస్తామని బిజెపి ప్రకటించింది. మంగళవారం చెన్నైలో బిజెపి నాయకుడు జేపీ నడ్డా.. పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, బీజేపీ నాయకులు కె. అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ సహా పార్టీకి చెందిన ఇతర కీలక నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీప్తుఖ్‌అ ఎఙనెతీఖుఝుతీసఝు) వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.

#### ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి..

నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

#### కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం..

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## భారతదేశం ముక్కలవ్వలేదంటే అంబేడ్కర్ కారణం: హరీశ్ రావు..

సిద్దిపేట: ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలున్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈరోజు(మంగళవారం) అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదు' అన్నారు.

## అంబేడ్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు: కేటీఆర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు.

#### అంబేడ్కర్‌కు గౌరవం ఇవ్వలేదు...

అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.

#### మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా...

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

#### కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలను వైసిపి నిర్వీర్యం చేసింది: పార్థసారథి

అమరావతి:

ఉగ్రవాద సంస్థలకు వైసిపికి తేడా లేదని ప్రజల అభిప్రాయం అని ఏపి మంత్రి పార్థసారథి తెలిపారు. తల్లి, చెల్లి కూడా మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డిపై శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తన స్వలాభం కోసం దేనికైనా తెగిస్తారని.. వైఎస్ కుటుంబ గౌరవాన్ని రోడ్డుపైకి ఈడ్చారని విమర్శించారు. ఉగ్రవాద భావజాలం వ్యాపింపచేసి ఏపిని నాశనం చేయాలని వైసిపి చూస్తోందని, ప్రతిపక్షాలపై దాడులు చేయడమే వైసిపి పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. జగన్ చెబితే ఆత్మాహుతి దళంగా పనిచేస్తామని..ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, వైసిపి రాజకీయ పార్టీనా? లేక ఉగ్రవాద సంస్థనా? అని పార్థసారథి ప్రశ్నించారు. ఏపిలో గత ఐదేళ్లలో అరాచక పాలన సాగిందని, వైసిపి నేతలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలను వైసిపి నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. అధికార మదంతో వైసిపి నేతలు సామాన్యులను వేధించారని, అభివృద్ధికంటే విధ్వంసానికే వైసిపి ప్రాధాన్యత ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అరాచకాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని పార్థసారథి హెచ్చరించారు.

అన్వేషనేత్రం తెలుగు దినపత్రిక



ఈరోజు రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీలో కళ్లెం నరసింహ బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు గారి ఆధ్వర్యంలోఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల నాయకులు శిరీషలా లింగస్వామి శిరీషాల మహేష్ కళ్లెం వెంకటేష్ శిరీషాల నరసింహ సల్ల రామచంద్రం చల్ల నరసింహ కళ్లెం భాష శిరీషాల మహేష్ కళ్లెం అశోక్ శిరీషాల విష్ణు శిరీషల సాయి మహిళలు శిరీషాల లక్ష్మమ్మ కళ్లెం యాదమ్మ కడమంచి ముత్తమ్మ కళ్లెం ఎల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

నకిరేకల్ నియోజకవర్గం:-



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నార్కెట్‌పల్లి మండలంలోని ఎ.పి. లింగోటం, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో ఆ మహనీయుడి విగ్రహాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారు చూపిన మార్గం సమాజానికి వెలుగునిచ్చేదని, సమానత్వం, న్యాయం కోసం ఆయన



చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

# నల్లగొండ జిల్లా నెకేరెకల్ నియోజకవర్గం సాశనసభ్యలు ప్రభుత్వ విప్ వేముల వీరేశం
# బోధించు- సమీకరించు-ఉద్యమించు

కారణజన్ముడు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జన్మదిన శుభాకాంక్షలు...అంబేద్కర్ అంటే:-- జ్ఞానానికి ప్రతీక,అంబేద్కర్ ఆత్మ గౌరవానికి,సామాజిక చైతన్యానికి మానవత్వానికి,మూర్తిభవించిన విశ్వ మానవునిగా అణగారిన వర్గాల హక్కుల పోరాటాలకు,దళితుల దాస్య శృంకలాల విముక్తికి,స్త్రీ విముక్తికి,కార్మిక హక్కుల సాధనకు కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్. అంబేద్కర్ అంటే: ప్రపంచ జ్ఞానం ఒక వ్యక్తిలో నిభీడికృతమైన వ్యక్తిగా,మనుధర్మ శాస్త్రాన్ని కూకటి వేళ్ళతో పెకలించిన విప్లవానికి నాంది పలికిన వ్యక్తి,నిరంతర కృషికి, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర జ్ఞాన సముపార్జనకు ప్రతీక,ఎన్ని కష్టాలు ఎదురైనా,ఎన్ని అవమానాలు ఎదురైనా, తను అనుకున్న లక్ష్యాన్ని సాధించే తపనకు,మూఢనమ్మకాలు,మూఢ విశ్వాసాలలో కూరుకు పోయి అజ్ఞానాంధకారంతో కొట్టుమిట్టాడుతున్న దేశానికి వెలుగునిచ్చిన దీపం మన అంబేద్కర్.మనిషిని, మనిషిగా గౌరవించ లేని సమాజానికి, ప్రశ్నించే తత్వాన్ని, పోరాడే నైజాన్ని, గొంతు విప్పే ఆత్మ స్థైర్యానికి...భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు,ప్రపంచంలో అతి కొద్దిమంది యుగ పురుషులలో, అగ్ర గన్యునిగా పేరుగాంచిన వ్యక్తి అంబేద్కర్ అంటే --ఒక హుందాతనానికి నిబద్ధతకు ప్రతీక,ప్రపంచంలో ఉన్న వివిధ గ్రంథాలు, వివిధ మత గ్రంధాలు, వివిధ రాజ్యాంగాలు, కూలంకశంగా అధ్యయనం చేసి వాటిలోని మంచి చెడ్డలను గ్రహించిన ప్రపంచంలో ఏకైక మేధావిగా పేరుగాంచిన వ్యక్తి అంబేద్కర్,విశ్వ మానవ సౌభ్రతృత్వానికి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ "ప్రతిభ" గొప్పతనం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు....భారతదేశ వ్యాపితమై దేశ, విదేశాలకు వ్యాపితమై,ఖండ ఖండాంతరాలకు ..ఈరోజు ప్రపంచంలోనే గొప్ప మానవతా మూర్తిగా, గొప్ప జ్ఞానవంతుడుగా, గొప్ప పోరాట యోధుడిగా, గొప్ప దేశభక్తుడిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, మహిళా హక్కుల ప్రదాతగా, తన రచనల ద్వారా, తను రాసిన రాజ్యాంగం ద్వారా, తాను చేసిన పోరాటాల ద్వారా, నేడు ప్రపంచంలోనే అత్యంత ప్రభావం చూపిన అతి




కొద్ది మంది వ్యక్తులలో మొదటి స్థానంలో నిలిచిన అత్యంత ప్రతిభావంతుడు,ప్రపంచ మేధావి భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి శిరస్సు వంచి ఘన నివాళులర్పిస్తూ, వారి యొక్క ఆశయ సాధనకు పునరంకితులంమవతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం జీవితాంతం కృషి చేసిన స్పూర్తి ప్రదాత... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం..!

మీ
ఆత్మ బందువు
ఉద్యమస్ఫూర్తి నీచ్చే నాయకుడు
నెకేరెకల్ సాశనసభ్యలు
ప్రభుత్వ విప్ వేముల వీరేశం









నల్గొండ జిల్లా :-
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ :-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం ఆనందకరం అన్నారు. అంబేద్కర్ గారు దేశానికి రాజ్యాంగాన్ని అందించి సామాజిక న్యాయానికి పునాది వేశారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. దక్షిణ రాష్ట్రాలకు గతంలో అన్యాయం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వ కాలంలో ఎస్సీ వర్గాలకు సరైన రుణాలు అందలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళిత బంధు వంటి పథకాలను తీసుకువచ్చారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం పేద, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తోందని, సామాజిక న్యాయం సాధనకు కృషి చేస్తోందని తెలిపారు.

# రాజాసింగ్ కు బుద్ధి చెబుతాం డాక్టర్ పిడమర్తి రవి



తెలంగాణలో వివిధ కులాల మధ్య వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్న మనువాది రా రాజాసింగ్ కు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్బండ్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు బ్లూ గ్రీన్ బ్లాక్ కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ రాజాసింగ్ మరియు ఇతర బిజెపి నేతలు దళితులపై వారి ఆహారపు అలవాట్లపై అనేక సందర్భాల్లో విద్వేషపూరిత ఆరోపణలు చేస్తూ ఎస్ ఎస్ టి బి సి మైనార్టీల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతున్నారని అలాంటి వారికి రానున్న రోజుల్లో ఈ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ లకు 20% ఎస్టీలకు 12 శాతం ముస్లింలకు 12 శాతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కొరకు ఉద్యమిస్తామని అన్నారు
ఈ సందర్భంగా మరో అతికి మూఢనమ్మకాల నిర్మూలన సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ కెరియర్ కాన్షీరామ్ వారసులు ఒక వేదిక పైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాలలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న, బుదల బాబురావు, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, శ్రీనాథ్ వడ్డెర నక్క మహేష్, అంకపాక సంపత్, మొగిలిగిద్ద ప్రసాద్, కే రామకృష్ణ,ఉద్యోగు గణేష్ మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.





నకిరేకల్ :-



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అనంతరం నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.



నకిరేకల్ :-
జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు వారి చిత్రపటానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, జార్జిరెడ్డి గారి త్యాగం, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.




అంబేద్కర్ అంటే ఒక జ్ఞానం
తరతరాల వివక్షతను తరిమికొట్టడానికి
పుస్తకాలతో పోరాడిన జ్ఞాన యోధుడు....
కుల వ్యవస్థ కుళ్లను కడిగేసిన విప్లవకారుడు.
"రాజ్యాంగ"మనే స్వేచ్ఛను అందించిన మహనీయుడు ....
వేల మంది జనం
చేసిన పోరాటంలో ఒక్కడు కాదు.......
కోట్ల మంది కోసం
ఒంటరిగా పోరాడిన ఒకే ఒక్కడు....
మనువాదులను ఎదిరించి..
"మానవ"వాదం వైపు
అడుగు వేసిన మానవతావాది.
బాబాసాహెబ్ అంబెద్కర్ గారి 135వ జయంతి శుభాకాంక్షలు




న్యాయకోవిదుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము..
బిరాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
లిబిశ్రీమతి కొండా సురేఖ జై బీమ్ జయ్ సమిదాన్



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# చైనా ఉన్నతిని గుర్తిస్తున్న ప్రపంచం



చైనా, యావత్ ప్రపంచ దేశాలూ అసాధారణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సి.పి.ఐ(యం) ప్రతినిధి బృందం చైనాలో పర్యటించింది. ఆరుగురు ప్రతినిధులతో కూడిన మా బృందం సెప్టెంబరు 23 నుండి 30 వరకు ఆ దేశ రాజధాని బీజింగ్‌తో పాటు హుబెయీ, ఝెజియాంగ్ ప్రావిన్స్‌లను సందర్శించింది. నేను 40 ఏళ్ళ క్రితం, 1985లో తొలిసారిగా చైనాలో జరిగిన అంతర్జాతీయ యువజన సదస్సుకు హాజరయ్యాను. ఈ శతాబ్దపు తొలి దశాబ్దంలో మరలా చైనాలో అడుగు పెట్టిన నేను ఆ దేశంలో చోటు చేసుకున్న మార్పులు చూసి ఆశ్చర్యపోయాను. బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్‌లో 'నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' (జాతీయ కళా ప్రదర్శనా వేదిక) పేరిట భూగర్భంలో నిర్మించిన సాంస్కృతిక రంగస్థల సమాహార వేదిక ఆసియాలోనే అతి భారీ కట్టడంగా పేరొందింది. స్థానికంగా ఈ కాంప్లెక్స్‌ను 'జెయింట్ ఎగ్'గా పిలుచుకుంటారు. అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో ఒకేసారి నాలుగైదు భారీ ఇవెంట్లు నిర్వహించుకోవచ్చు. మౌళిక సౌకర్యాల అభివృద్ధిలోని సృజనాత్మకత, సాంస్కృతిక వైభవాలకు ఇది అద్దం పడుతుంది. గతంలో పర్యటించి నప్పుడు ఇక్కడ చుట్టు పక్కల పరికిస్తూ ఉండిపోయాను. ఈసారి మాత్రం వయోలిన్, గిటార్‌ల వీనుల విందైన కచేరీని అస్వాదించాం. 2021 నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళు అయ్యింది. ఈ శత వార్షిక సంబరాల్లో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ అమలు చేసిన భారీ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం దారిద్యరేఖకు దిగువన ఉన్న 80 కోట్ల ప్రజానీకాన్ని చైనా పైకి తీసుకు వచ్చింది. ఈ స్ఫూర్తితోనే కేరళలో సి.పి.ఐ(యం) నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం కూడా దుర్భర దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను పైకి తీసుకురావడానికి వివిధ అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవడం సందర్భోచితమని భావిస్తున్నాను. ఈ ఏడాది నవంబర్ నాటికి మన దేశంలో దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలుస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జులై 15న బీజింగ్‌లో ఒక మ్యూజియమ్ ఏర్పాటు చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒక దేశ చరిత్రను, పార్టీ చరిత్రను సునిశితంగా ఎలా ప్రదర్శించవచ్చనే దానికి మ్యూజియమ్‌ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన కాలం నుండి ఆధునిక కాలం వరకూ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్లు డిజిటల్ రూపంలో ప్రదర్శించారు. చైనాను సామ్రాజ్యావాద, వలస పాలన నుండి విముక్తి చేసేందుకు సాగించిన పోరాటాన్ని, వివిధ దశలలో అనుసరించిన వ్యూహాలను, ఎత్తుగడలను ఆది నుండి తుది వరకు సచిత్ర రూపంలో ప్రదర్శించారు. మావో జెడాంగ్ నాయకత్వం కుమింటాంగ్‌తో పొత్తు, 1927 తర్వాతి కాలం నాటి చీలిక, పోరాటాలు, లాంగ్ మార్చ్, అశేష త్యాగాలు, సమరశీల పోరాటాల ద్వారా సాధించిన విప్లవ విజయం, డెంగ్ జియావో పింగ్ నాయకత్వాన చేపట్టిన ఆధునీకరణ చర్యలు, జియాంగ్ జెమిన్, హుజింటావో నాయకత్వాన కొనసాగిన ఆధునీకరణ పర్వం, 2012 నుండి సీ జిన్‌పింగ్ నాయకత్వాన పార్టీ, దేశం పురోగమిస్తున్న వర్తమాన దశను ఇందులో పొందుపరిచారు. ఈ మ్యూజియంలో 4,548 వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. కార్ల్‌మార్క్స్ బ్రసెల్స్ నోట్‌బుక్, చైనా రిపబ్లిక్‌ను ప్రకటించిన రోజున మావో ధరించిన కోటు, టోపీ, మావో చేతి రాత ప్రతులు, కమ్యూనిస్టు ప్రణాళికను చెన్ వాంగ్టా చైనా భాషలోకి అనువదించిన ప్రతి, లాంగ్ మార్చ్ సందర్భంగా ధరించిన బెల్ట్‌లు, చైనా సైన్యం అమెరికా 31వ పదాతి దళాన్ని ఓడించి కైవసం చేసుకున్న అమెరికన్ జాతీయ జెండా వంటివి చూశాం. మా పర్యటన సందర్భంగా అనేక ద్వైపాక్షిక చర్యలు చోటు చేసుకున్నాయి. అన్నింటిలోకి చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు 'లీ షులేరు' నాయకత్వాన ఉన్న ప్రతినిధి బృందంతో సాగిన చర్యలు ప్రముఖమైనవి. చైనా కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ.(యం), ఇరు పార్టీల మధ్య ఉన్న దీర్ఘకాలిక ధృఢ సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఈ చర్చల్లో వచ్చింది. ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ దేశాల మీద, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది దేశాల మీద తన ఆధిపత్యాన్ని రుద్దడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఇరు పార్టీలూ గమనంలో ఉంచుకుని, ఈ ప్రయత్నాలను నిలవరించడానికి భుజం భుజం కలిపి నిలబడాలన్న ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సందర్భంగా తియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్స్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన విషయాన్ని గమనంలోకి తీసుకున్నది. భారత్ %-% చైనా దేశాల మధ్య రాయబార సంబంధాలు నెలకొని 75 ఏళ్లు కావొస్తున్న సందర్భం ఇది. షాంఘై కోఆపరేషన్ వేదికతో పాటు బ్రిక్స్ కూటమిలో కూడా రెండు దేశాలూ వాటి వంతు పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే కాలంలో భారత్, చైనాలు వంతుల వారీగా బ్రిక్స్ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించనున్నాయి. భారత్ %-% చైనాలు చర్చల ద్వారా రెండు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం ఇరు దేశాలకూ లాభదాయకం కావడంతో పాటు ప్రపంచ శాంతికి, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహూ పేర్కొన్నారు.



ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, అసమానతల వివక్షల పై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, సమ సమాజ స్థాపకుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి ఘనమైన నివాళులు అర్పిస్తూ జయ్ బీమ్

మీ
 ఆత్మ బందవురాలు

బిరాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
బిశ్రీమతి కొండా సురేఖ గారు




# సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక....

**అధ్యక్షులుగా వజ్జే వీరయ్య ...**

**ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు...**

**కోశాధికారిగా తల్లాడ చందన్...**



**సూర్యాపేట , ఏప్రిల్ 14 :**

సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.పలువురు మీడియా ప్రతినిధుల సమక్షంలో మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు,మెజారిటీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్,గుణగంటి సురేష్ లు వెల్లడించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వజ్జే వీరయ్య(మన తెలంగాణ)ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు(10 టివి), కోశాధికారిగా తల్లాడ చందన్(జె న్యూస్ ఎడిటర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి కమిటీని బుధవారం ప్రకటించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు మిక్కిలినేని శ్రీనివాస్ రావు,షేక్ జహంగీర్,చల్లా చంద్రశేఖర్,రాపర్తి మహేష్,చెవగాని నరేందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఈ రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా, జనంపల్లి గ్రామంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది భారత రాజ్యాంగ నిర్మాతగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా దేశ గమనాన్ని మార్చిన అంబేద్కర్ గారు, విజ్ఞానానికి, పోరాటానికి నిలువెత్తు రూపం. సమాజంలోని అసమానతలను రూపుమాపి, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. అంబేద్కర్ గారి ఆశయాలను గౌరవిస్తూ, అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తూ నవ భారత నిర్మాణానికి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది.....



మీ
అక్కెనపల్లి సైదులు
బిజెవైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి.....

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ గారు.







దేవరకద్ర నియోజకవర్గం : భూత్పూర్ పట్టణంలో మరియు అమిస్తాపూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతోత్సవాల్లో పాల్గొని, నివాళు లర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా అమిస్తాపూర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ పార్క్ ను ప్రారంభించి, అనంతరం భూత్పూర్ పట్టణంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్ .తదనంతరం అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు సమ హక్కులను కల్పిస్తూ అంబేద్కర్ గారు రాజ్యాంగం రచించారని, అంబేద్కర్ గారి స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు అణుగుణంగా ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారు కులఘణన, చారిత్రాత్మకమైన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కనిపిస్తూ చట్టం చేశారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
లిదేవరకద్ర నియోజకవర్గం





కొడకండ్ల మండలం పాకాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేసిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు..అలాగే అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, విద్య ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యువత సామాజిక చైతన్యంతో ముందుకు సాగి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..

# పెద్దపల్లిలో అంబేద్కర్ జయంతి ర్యాలీ -- డీలిమిటేషన్‌పై ఎంపీ వంశీ గళం





**పెద్దపల్లి పట్టణం, పెద్దపల్లి జిల్లా తేదీ: 14-04-2026**

గడ్డం వంశీ కృష్ణ గారు పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పెద్దపల్లి కమాన్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎంపీ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఎంపీ గారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ గారు మాట్లాడుతూ, డీలిమిటేషన్ ప్రక్రియ న్యాయబద్ధంగా, అందరికీ సమాన న్యాయం కల్పించే విధంగా జరగాలని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.బిజెపి పార్టీ స్వలాభం కోసం డీలిమిటేషన్‌ను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని, దీనిపై పార్లమెంట్‌లో రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా డీలిమిటేషన్ అంశంపై తెలంగాణ గళాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యాసంస్థలను ప్రారంభించి, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పారు. చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నామని పేర్కొన్నారు.రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.అలాంటి ప్రపంచ మేధావి భారతదేశంలో పుట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఎంపీ వంశీ గారు పేర్కొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి శుభాకాంక్షలు

ఈరోజు చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు శివనేని గూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వహించినటువంటి గొప్ప కార్యక్రమంలో మహనీయులకు ఘన నివాళులు అర్పించి రోడ్ షోలో పాల్గొనడం జరిగిందిభారత రాజ్యాంగం వర్ధిల్లాలిసాధిద్దాం మహనీయుల ఆశయాలు
మీ
నూతి సైదులు ముదిరాజ్
ూా ాజ ూాఔఖ రాష్ట్ర కోశాధికారిడముదిరాజ్ యువజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుడ మత్స్య శాఖ సొసైటీ చైర్మన్







తొర్రూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్థాపించిన మహానేత అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు..అలాగే ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, విద్య మరియు చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యువత అంబేద్కర్ గారి చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, స్థానిక వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమన్న, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..



నకిరేకల్ పట్టణానికి చెందిన కనుకుంట్ల సుశీల గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మకు హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో జిల్లాలో నిర్వహించిన ప్రోగ్రాంలో ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులుగా పల్లెటి లక్ష్మణ్ మాదిగ పాల్గొని ప్రస్తుత చట్టసభల్లో ప్రజా ప్రతినిధులు దళితుల పక్షాన ఉండి విద్యను ఆరోగ్యాన్ని ఉచితం చేసి మెరుగైన విద్యను ఆరోగ్యాన్ని అందించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన కోరడం జరిగింది రాష్ట్రాలలో ఉన్న బీసీ గురుకులాలు ఎస్సీ గురుకులాలలో మౌలికవసతులు కల్పించాలని పేర్కొనడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారం కోసం కృషి చేయాలని మన ఓట్లు మనమే వేసుకొని చట్టాలు రూపొందించాలని పేర్కొనడం జరిగింది.




అంబేద్కర్ అంటే ఒక జ్ఞానం
తరతరాల వివక్షతను తరిమికొట్టడానికి
పుస్తకాలతో పోరాడిన జ్ఞాన యోధుడు....
కుల వ్యవస్థ కుళ్లను కడిగేసిన విప్లవకారుడు.
"రాజ్యాంగ"మనే స్వేచ్ఛను అందించిన మహనీయుడు ....
వేల మంది జనం
చేసిన పోరాటంలో ఒక్కడు కాదు.......
కోట్ల మంది కోసం
ఒంటరిగా పోరాడిన ఒకే ఒక్కడు....
మనువాదులను ఎదిరించి..
"మానవ"వాదం వైపు
అడుగు వేసిన మానవతావాది.
బాబాసాహెబ్ అంబెద్కర్ గారి 135వ జయంతి శుభాకాంక్షలు



హైదరాబాద్
భారత రాజ్యాంగ నిర్మాత సంఘసంస్కర్త
ఆర్థికవేత మరియు న్యాయవాదిగా
అంటరానితనం కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి
భారత తొలి న్యాయశాఖ మంత్రిగా దళితులకు మహిళలకు మరియు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా
లోయర్ ట్యాంక్ బండి దగ్గర వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లిగౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు
గౌరవ శ్రీ కొండేటి మల్లయ్య



ఖమ్మం జిల్లా చింతకాని మండలం నరసింహపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈరోజు అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం ప్రతి ఒక్కరు అనుసరించి నడవాలని ప్రతి చిన్న పిల్లలు మంచిగా చదువుకోవాలని ఉన్నత విద్యా సాధించాలని ఉద్యోగరీత్యా స్థిరపడాలని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మాట్లాడడం జరిగినది............ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా అటవీ శాఖ అధికారి నరసింహపురం గ్రామ దళిత బంధు స్పెషల్ ఆఫీసర్ శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రిజర్వేషన్ల పొలాలు పొందాలని బీద కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడాలని మాట్లాడటం జరిగినది.,.. ఈ కార్యక్రమంలో చింతకాని ఎమ్మార్వో గారు ఉన్నత అధికారులు. ఫారెస్ట్ ఏఎస్ఐ కిషోర్ గారు అలాగే నరసింహపురం గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు.. అలాగే నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ గారు.. కుల పెద్దలు వివిధ రాజకీయ పార్టీ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ జిల్లా సీనియర్ నాయకురాలు ఉప్పెల్లి నరసమ్మ మాదిగ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు లంక నరసింహారావు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ సీనియర్ నాయకులు బండ్ల నాగేశ్వరావు మాదిగ నరసింహాపురం గ్రామ ఎంఆర్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా చింతకాని లోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మహిళా మండలి నాయకురాలు ఉప్పల్లి నరసమ్మ మాదిగ జిల్లా నాయకులు కుక్కల రాములు మాదిగ లంక నరసింహారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ ఎల్బీనగర్లో

ఘనంగా డాక్టర్.దీ. =.అంబేద్కర్
135 వ జయంతిలి ఈరోజు హైదరాబాదు ఎల్బీనగర్ లో డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవంలో పాల్గొన్న.ూూ ఽ+. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. డాక్టర్. దీ= అంబేద్కర్ కు పూలమాలవేసి వేడుకలు జరుపుకోవడం జరిగింది.135



జయంతి సందర్భంగా. ఎల్బీనగర్ దీ=ూ పార్టీ సీనియర్ నాయకుడు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. జక్కిడి రఘువీరా రెడ్డి గారు. ట్రస్టు ఆధ్వర్యంలో వచ్చిన ప్రజలకు మజ్జిక సప్లై చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో. చిప్పలపల్లి యాదగిరి. తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నకాల కృష్ణయ్య గారు. ూూ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపురం వెంకటేశ్వర్లు ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉండ్రాతి రవికుమార్. సతీష్. ఉపేంద్ర చారి ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు లికోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



## ఓయూ నూతన పరిపాలన భవనంకు అంబేద్కర్ పూలే పేరు పెట్టాలి :ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి





ఉస్మానియా యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనానికి అంబేద్కర్ పూలే పేరుపెట్టాలని, అదేవిధంగా వారి పేరు మీద ఫెలోషిప్లను కూడా అందజేయాలని ఓయూ జేఏసీ చైర్మన్, పీహెచ్డీ స్కాలర్ కొత్తపల్లి తిరుపతి కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిబిఎస్ఏ అధ్యక్షులు నలగంటి శరత్, బహుజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు వేల్పుల సంజయ్, టిఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్ పాల్గొని ఈ మేరకు ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో 135 వ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ 100 కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ వద్ద ప్రభుత్వం నిర్మించబోయే జగ్జీవన్ రామ్, అంబేద్కర్ నాలెడ్జ్ పార్క్ ను విద్యార్థులుగా స్వాగతిస్తున్నామని, ఈ నాలెడ్జ్ సెంటర్ ను నిర్మించడానికి పూనుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. పొలిటికల్ జేఏసీ నరసింహ, డిబిఎస్ ఏ నాయకులు జంగిలి దర్శన్, మధు, ఓ యూ జెఏసి మరియు ఎన్ టీవీఎస్ ప్రెసిడెంట్ చరణ్, ఓయూ జేఏసీ అధికార ప్రతినిధి దరువు రమేష్, ఓయూ జేఏసీ నాయకులు రాజేందర్, ప్రవీణ్,సంజీవ్, అరుణ్,కరుణాకర్, ఉదయ్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ మహానగరం లో ఎల్బీనగర్ చౌరస్తాలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి రోడ్డు సేఫ్టీ డిసిపి మనోహర్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు దేశ విదేశాలు తిరిగి ఎన్నో శాస్త్రాలు చదివి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప ప్రపంచ మేధావి, మహిళలు శ్రామికులు అట్టడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు బి ఆర్ అంబేద్కర్ గారు ఆయన ఆశయాలను సాధించాలన్నారు అనంతరం హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న అనితల దంపతుల ద్వితీయ కుమార్తె చిరంజీవి దైద సింధు తెరిసా ప్రకృతి హరిత దీక్ష కు రాలు( శ్రీ సాయి చైతన్య స్కూల్ సాయి నగర్, నాగోల్ 5వ తరగతి)సామాజిక కార్యకర్త. దైద వెంకన్న తో కలిసి డిసిపి మనోహర్ గారికి శాలువా కప్పి పూల మొక్కలు అందించినారు బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తెలంగాణ దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరశురాములు, చిప్పలపల్లి యాదగిరి, బూర్గుల నాగేందర్, కలకొండ దుర్గయ్య బల్గూరి సాగర్, ముత్యాలు, కనుకుంట్ల రవి మహిళా నాయకురాలు పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న వారి విగ్రహానికి స్థానిక అంబేద్కర్ కమిటీ సభ్యులు మరియు గ్రామ కమిటీ సభ్యులచే కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.భారత రాజ్యాంగ శిల్పిగా,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘ సంస్కర్తగా విశేష కీర్తిపొందిన డా.అంబేద్కర్ గారికి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు అందించడం అనేది ఎంతో అభినందనీయం.
ఇట్లు
మీ.తిలక్ రావు
లింగోజిగూడ డివిజన్ సీనియర్ భారస నాయకులు

## నల్లగొండ జిల్లా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ బోధించు- సమీకరించు-పోరాడు




కారణజన్ముడు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జన్మదిన శుభాకాంక్షలు...అంబేద్కర్ అంటే:-- జ్ఞానానికి ప్రతీక,అంబేద్కర్ ఆత్మ గౌరవానికి,సామాజిక చైతన్యానికి గొప్ప మానవత్వానికి,మూర్తీభవించిన విశ్వ మానవునిగా అణగారిన వర్గాల హక్కుల పోరాటాలకు,దళితుల దాస్య శృంకలాల విముక్తికి,స్త్రీ విముక్తికి,కార్మిక హక్కుల సాధనకు కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్. అంబేద్కర్ అంటే: ప్రపంచ జ్ఞానం ఒక వ్యక్తిలో నిభీడికృతమైన వ్యక్తిగా,మనుధర్మ శాస్త్రాన్ని కూకటి వేళ్ళతో పెకలించిన విప్లవానికి నాంది పలికిన వ్యక్తి,నిరంతర కృషికి, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర జ్ఞాన సముపార్జనకు ప్రతీక,ఎన్ని కష్టాలు ఎదురైనా,ఎన్ని అవమానాలు ఎదురైనా, తను అనుకున్న లక్ష్యాన్ని సాధించే తపనకు,మూఢనమ్మకాలు,మూఢ విశ్వాసాలలో కూరుకు పోయి అజ్ఞానాంధకారంతో కొట్టుమిట్టాడుతున్న దేశానికి వెలుగునిచ్చిన దీపం మన అంబేద్కర్.మనిషిని, మనిషిగా గౌరవించ లేని సమాజానికి, ప్రశ్నించే తత్వాన్ని, పోరాడే నైజాన్ని, గొంతు విప్పే ఆత్మ స్థైర్యానికి...భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు,ప్రపంచంలో అతి కొద్దిమంది యుగ పురుషులలో, అగ్ర గన్యునిగా పేరుగాంచిన వ్యక్తి అంబేద్కర్ అంటే --ఒక హుందాతనానికి నిబద్ధతకు ప్రతీక,ప్రపంచంలో ఉన్న వివిధ గ్రంథాలు, వివిధ మత గ్రంధాలు, వివిధ రాజ్యాంగాలు, కూలంకశంగా అధ్యయనం చేసి వాటిలోని మంచి చెడ్డలను గ్రహించిన ప్రపంచంలో ఏకైక మేధావిగా పేరుగాంచిన వ్యక్తి అంబేద్కర్,విశ్వ మానవ సౌభ్రతృత్వానికి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ "ప్రతిభ" గొప్పతనం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు....భారతదేశ వ్యాపితమై దేశ, విదేశాలకు వ్యాపితమై,ఖండ ఖండాంతరాలకు ..ఈరోజు ప్రపంచంలోనే గొప్ప మానవతా మూర్తిగా, గొప్ప జ్ఞానవంతుడుగా, గొప్ప పోరాట యోధుడిగా, గొప్ప దేశభక్తుడిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, మహిళా హక్కుల ప్రదాతగా, తన రచనల ద్వారా, తను రాసిన రాజ్యాంగం ద్వారా, తాను చేసిన పోరాటాల ద్వారా, నేడు ప్రపంచంలోనే అత్యంత ప్రభావం చూపిన అతి కొద్ది మంది వ్యక్తులలో మొదటి స్థానంలో నిలిచిన అత్యంత ప్రతిభావంతుడు,ప్రపంచ మేధావి భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి శిరస్సు వంచి ఘన నివాళులర్పిస్తూ, వారి యొక్క ఆశయ సాధనకు పునరంకితులంమవతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం జీవితాంతం కృషి చేసిన స్ఫూర్తి ప్రదాత... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం..!

మీ ఆత్మ బంధువు
అలుపెరుగని నాయకుడు
మందుల సామెల్ తుంగతుర్తి
సాశనసభ్యులు

## ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్.....

ప్రపంచవ్యాప్తంగా ఉన్నబడుగు బలహీన వర్గాలందరికి ఆరాధ్య దైవం.....
కుల వ్యవస్థ ఉన్నన్ని రోజులు రిజర్వేషన్లు ఉండాలి....
అంబేద్కర్ చూపిన మార్గంలో దళితులందరం కలిసి హక్కులను కాపాడుకుందాం.....
దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునర్ సమీక్షించుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..... దేశంలో కొందరు రాజ్యాంగానికి తూట్లు పొడవాలని, దళితుల రిజర్వేషన్లను కలరాసే ప్రయత్నం చెస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా దళితులకు, బడుగు బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు లేకపోతే ఇప్పుడు ఎక్కడ ఉండేవాళ్ళమో తలచుకుంటేనే భయంగా ఉందని అన్నారు. దేశంలో కొంతమంది పాలకులు రాజ్యాంగాన్ని మార్చేయాలనీ, రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి దళితుల ఉద్యోగ అవకాశాలను హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సుప్రీం కోర్టు దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. నా దృష్టిలో ఈ తీర్పు సరైంది కాదని సుప్రీం కోర్టు ఈ తీర్పు పై సుప్రీం కోర్టు పునర్ సమీక్షించుకోవాలని కోరారు. పుట్టుకతోనే కులం వస్తుందని కానీ మతం మధ్యలో వస్తుందని అన్నారు. క్రిస్టియన్ గా మారినంత మాత్రాన దళితుల జీవితాలు ఎం మారాయని ప్రశ్నించారు. ఏ గ్రామానికి వెళ్లిన అత్యంత పేదవాళ్ళు దళితులే ఉంటారని అన్నారు. దేశంలో కుల వ్యవస్థ ఉన్నన్ని రోజులు, అంటరానితనం, అసమానతలు, అవమానాలు ఉన్నన్ని రోజులు, సమసమాజ స్థాపన జరిగే వరకు, కుల వ్యవస్థ కూకటివేళ్ళతో తొలిగే వరకు రిజర్వేషన్లు కొనసాగాలని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై, దళితుల రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని తెలిపారు. పోరాడాలంటే అవగహన, చైతన్యం, చదువు అవసరమని దళితుందరూ చదువును ఆయుధంగా చేసుకొని ఐక్యంగా మన హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దళితులే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలన్న అంబేద్కర్ కలలను నిజం చేద్దాం

## అంబేద్కర్ 135 వ జయంతి సభలో పలువురి వ్యాఖ్య

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల:-ఏప్రిల్ 14 అన్వేషనేత్రం

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ మహాశయుని 135వ జయంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ..... ఎవరైతే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉంటారో వారే దళితులని దళితులే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్న




అంబేద్కర్ మహాశయుని కలలను నిజం చేసేందుకు అందరూ కంకణ బద్ధులు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అంబేద్కర్ మహాశయుని పుణ్యమే అని ఆయన రాసిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రిజర్వేషన్లు అనేది అంబేద్కర్ కల్పించినవేనని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది కూడా అంబేద్కర్ అనే విషయాన్ని అందరూ గుర్తించాలని రిజర్వేషన్ అనేది విద్య కొరకు ఉద్యోగుల కొరకు రాజకీయాల కొరకు అయితే రాజకీయాలకు మాత్రమే పరిమితి ఉంటుందని విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లకు పరిమితి లేదని వారు అన్నారు.సభకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీన రాపోల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు తాసిల్దార్ సురిగి సైదులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి ఎస్ కె హుస్సేన్ ఎస్ కే ఖలీల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర రావు జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు పెరుమాళ్ల సతీష్ పల్లెపంగ నాగరాజు రామ్ సైదులు జింకల భాస్కర్ చిలక రాజు శ్రీను కొమర్రాజు వెంకట్ బాల వెంకటేశ్వర్లు ఎస్సై రవీందర్ నాయక్ అవిరేండ్ల నాగేందర్ బుర్రి శీను, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

నేరేడుచర్ల,అన్వేషనేత్రం ఏప్రిల్ 14:



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మయ్య,నాయకులు మచ్చ శీను,రహీం,కొప్పుల శ్రీనివాస్ కత్తి, శ్రీనివాస్ రెడ్డి,కాలం సైదులు, చింతలచెరువు సైదులు,బొజ్జ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

### యువత మహనీయుల చరిత్ర చదవాలి జ్ఞానం పెరుగుతుంది-మెరుగు జానీ





వేములపల్లి, అన్వేషనేత్రం ఏప్రిల్ 14:

యువత సమయాన్ని వృధా చేయకుండా...మహనీయుల చరిత్ర చదవాలి,మహనీయుల చరిత్ర చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని మెరుగు జానీ అన్నారు.వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు మహారాజుల కాలనీ యువ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ గ్రామాలలోని యువత,ప్రతి ఒక్కరు మహనీయుల చరిత్ర చదవాలని,మహనీయుల చరిత్ర వల్ల జ్ఞానం పెరుగుతుంది...తల్లితండ్రులు కన్న కలలను సహకారం చేసే విధంగా ప్రతి ఒక్కరు గొప్ప మేధావులు కావాలన్నారు.అంబేదర్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు.అనంతరం తక్కెళ్ళపల్లి శ్యామ్ మాట్లాడుతూ మనుషుల్ని మనుషులుగా చూడని ఈ సమాజంలో మనుషులంతా సమానమేనని,తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు.అంబెద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మన మంతా ముందుకు సాగాలని తెలిపారు.సామాజిక వివక్షత లేని సమాజమే నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిక్షమాచారి,వల్లంపట్ల ప్రమోద్,అంబేద్కర్,ప్రసాద్,వల్లంపట్ల భరత్,సుందర్,యేసోబు,ముత్తయ్య,మెరుగు.అబ్రహం,ఆవిరిండ్ల,అనిల్,ఎరకచర్ల.అబ్రహం,సైదులు,మాతంగి గోపి,శాంతి కుమార్,మహేష్,గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

### ఘన నివాళులర్పించిన- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ,అన్వేషనేత్రం ఏప్రిల్ 14:

అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 135 జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.మర్రిగూడా బై పాస్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన మంత్రి,డి ఈ ఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం



అన్నారు.డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు.అందరూ చదువుకోవాలి చదువు పై ఉన్న ప్రేమతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా స్కూల్,జూనియర్ కాలేజి కట్టించాను..బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది..కుల మతాలకు అతీతంగా అందరికి రేషన్ కార్డులు ఇస్తున్నాము...అన్ని కులాలు, మతాల పిల్లలు ఒకేచోట చదివేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం,నియోజక వర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ డి ఈ ఓ ఆఫీస్ చౌరస్తాను సుందరీకరించి డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ చౌరసాగా నామకరణం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ మేయర్ బుర్రి చైతన్య జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం

### పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి

### అంబేద్కర్ ఆశయ సాధన దిశగా కృషి-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,అన్వేషనేత్రం ఏప్రిల్ 14:





సమాజంలో సామాజిక అసమానతలు తొలగించి,అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోనే అందరికీ సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా,, బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధులుగా..ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించి..అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది.. అనంతరం నాయకులు, సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో న్యాయ భోజ్ - సహ పంక్తి భోజనాలు చేయడం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసారు.ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి మీ అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుంది. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది.ఆయన బాటలోనే నడుస్తూ, ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది అని అన్నారు. చదువుకో, వ్యవస్థీకృతం అవ్వు, పోరాడు అన్న బాబాసాహెబ్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలి.పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి... అందులో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్టంలో విద్యకు పెద్ద పీఠ వేస్తుంది అని అన్నారు.ప్రజా పాలనలో భాగంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు,సన్నబియ్యం, ఇతర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా మా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలన్నా, సామాజిక అసమానతలు తొలగిపోవాలన్నా అంబేద్కర్ సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలు. ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు.మన మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల,రాజకీయ పార్టీలకి అతీతంగా అందరం ఐకమత్యం తో భాగస్వాములు అవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మిర్యాలగూడ నియోజకవర్గ అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్

### చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

### డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ :14 (అన్వేషనేత్రం):

బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.


జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహనీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. తదుపరి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు, చార్టులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, నాయకులు , చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## గ్రౌండ్ సిబ్బందికి రూ.25 లక్షల నగదు బహుమతి

అసోం క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) గువాహటిలోని తమ గ్రౌండ్ సిబ్బంది అవిశ్రాంత కృషిని సత్కరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పటికీ, వారి కృషి వల్లే ఐపీఎల్ 2026కు సంబంధించిన మూడు షెడ్యూల్డ్ లీగ్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించగలిగారని చెప్పింది. ఈ మేరకు ఆదివారం నాడు ఒక ప్రశంసనీయమైన చర్యగా, బర్సపారా స్టేడియంలోని గ్రౌండ్స్‌మెన్‌లకు క్రికెట్ బోర్డు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. అసోం క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, ఏసీఏ అధ్యక్షుడు తరంగ గొగోయ్ ఏసీఏ సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్?'లో పోస్ట్ చేశారు. "గువాహటిలోని ఏసీఏ స్టేడియంలో మూడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం వెనుక, ప్రచారానికి దూరంగా ఉంటూ, అవిశ్రాంతంగా పనిచేసే ఒక బృందం ఉంది. అదే మా అంకితభావం గల గ్రౌండ్ సిబ్బంది" అని పేర్కొన్నారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య పనిచేస్తూ, క్యూరేటర్లు, గ్రౌండ్స్‌మెన్‌లు పిచ్‌లను అత్యున్నత ప్రమాణాలతో సిద్ధం చేసి, నిర్వహించేలా చూసుకున్నారు" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు. "వారి కృషి మ్యాచ్‌లు సజావుగా జరగడంలో కీలక పాత్ర పోషించింది. అలాగే జాతీయ స్థాయిలో ఈ వేదికకు పెరుగుతున్న ఖ్యాతిని నిలబెట్టడంలో కూడా సహాయపడింది" అని ఆ ప్రకటనలో తెలిపారు. కాగా, వారి అమూల్యమైన సేవలకు గుర్తింపుగా, క్యూరేటర్, గ్రౌండ్స్‌మెన్‌లకు రూ.25 లక్షల రివార్డును ప్రకటించడానికి అసోం క్రికెట్ అసోసియేషన్ గర్విస్తోందని తెలిపింది. అసోసియేషన్ అధ్యక్షుడు తరంగ గొగోయ్, కార్యదర్శి సనాతన్ దాస్, జట్టు వృత్తి నైపుణ్యాన్ని, నిబద్ధతను ప్రశంసించారు. మ్యాచ్‌లు సజావుగా జరగడంలో వారి అంకితభావమే కీలకమని ఎక్స్? పోస్ట్?లో పేర్కొన్నారు. "మ్యాచ్ కార్యకలాపాలకు అసలైన వెన్నెముక మీరు. మీ కృషి వృథాగా పోదు" అని ట్వీట్? చేశారు. ఈ వేదికపై నిర్వహించిన మూడు మ్యాచ్‌లలో, రెండు మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించింది.

## అంపైర్ తీరు పట్ల రోహిత్ శర్మ తీవ్ర అసహనం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. ఆదివారంతో ప్రతి జట్టు కూడా నాలుగేసి మ్యాచ్‌లను ఆడేశాయి. ఇక ఆదివారం డబుల్ హెడర్స్ జరిగింది. మధ్యాహ్నం జరిగిన పోరులో లక్నో సూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ నెగ్గగా.. రాత్రి జరిగిన హై స్కోరింగ్ పోరులో ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. ముంబై ఇండియన్స్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి కావడం విశేషం. ఇక మ్యాచ్ సమయంలో రోహిత్ శర్మకు కోపం వచ్చింది. అది కూడా అంపైర్‌పై. తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ ఆడుతూ గాయపడ్డాడు కూడా. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 240 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ ఛేజ్‌కు దిగే సమయంలో అంపైర్లు బ్యాటర్ల బ్యాట్‌లను చెక్ చేశారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం బ్యాట్ మధ్యలో స్టక్ అయ్యింది. ఆ పరికరం.. బ్యాట్ ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు ఆగకుండా వెళ్లాలి. కానీ, రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం ఇరుక్కుపోయింది. పలుమార్లు అంపైర్ బలంగా పరికరాన్ని నెట్టే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ అది వెళ్లలేదు. దాంతో అసహనానికి గురైన రోహిత్ శర్మ.. మీరు తప్పుగా పెడుతున్నారంటూ అంపైర్‌కు సూచించాడు. చివరకు డ్రెస్సింగ్ రూం నుంచి తిలక్ వర్మ వచ్చి చెకింగ్ పరికరంతో బ్యాట్‌ను చెక్ చేయగా.. అప్పుడు పరికరం ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు వెళ్లి వచ్చింది. ఈ క్రమంలో తిలక్ వర్మ కూడా అంపైర్‌కు ఏదో చెబుతాడు. బహుశా ఎందుకు ఆ పరికరం ఇరుక్కుపోయిందనే దానిపై వివరణ ఇచ్చినట్లున్నాడు. అయితే దీనిపై అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. పక్కన ఉన్న రికెల్టన్ బ్యాట్‌ను చెక్ చేసినపుడు చెకింగ్ పరికరం సులభంగా కదిలింది కదా.. రోహిత్ బ్యాట్ విషయంలో ఎందుకు కదల్లేదంటూ కామెంట్స్ పెడుతున్నారు. రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలంటున్నారు. రోహిత్ బ్యాట్ విషయంలో ఏదైతే జరిగిందో అది వేరే ప్లేయర్‌కు జరిగి ఉంటే బ్యాట్ మార్చాలని అంపైర్లు తెగేసి చెప్పేవారని కానీ, అక్కడ రోహిత్ కాబట్టి అతడు ఏమన్నా పడాల్సి వస్తుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. క్రికెట్‌కు ఇది మంచిది కాదని.. రూల్స్ విషయంలో అక్కడ ధోని ఉన్నాడా? లేదంటే కోహ్లి ఉన్నాడా.. రోహిత్ ఉన్నాడా? అని చూడరాదని.. అందరినీ ఒకేలా ట్రీట్ చేయాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. బ్యాట్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత రోహిత్ శర్మ క్రీజులో మెరుపులు మెరిపించలేకపోయాడు.



## మహిళల టీ20 వరల్డ్ కప్ రికార్డ్ స్థాయిలో ప్రైజ్‌మనీ

మహిళల క్రికెట్ చరిత్రలో మరో అద్భుతమైన ఫైట్ జరగనుంది. కేవలం 60 రోజుల్లో ఇంగ్లాండ్, వేల్స్ వేదికలుగా ప్రారంభం కానున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (×జజ) ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి టోర్నీలో పాల్గొనే జట్ల కోసం రికార్డ్ స్థాయిలో ప్రైజ్ మనీని ప్రకటించింది. మహిళల క్రీడలకు ఆదరణ పెరుగుతున్న తరుణంలో, పురుషుల క్రికెట్‌తో సమానంగా పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఐసీసీ ఈ అడుగు వేసింది. ప్రైజ్ మనీ పెంచడమే కాకుండా, టోర్నీని మరింత విస్తృతం చేస్తూ జట్ల సంఖ్యను కూడా పెంచడం విశేషం. ఈ నిర్ణయం మహిళా క్రికెటర్ల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు కొత్త ఊపునివ్వబోతోంది. ఐసీసీ ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 మహిళల టీ20 ప్రపంచకప్ మొత్తం ప్రైజ్ పూల్ విలువను 8,764,615 డాలర్లకు (సుమారు రూ. 73.4 కోట్లు) పెంచారు. ఇది 2024 ఎడిషన్‌తో పోలిస్తే 10 శాతం ఎక్కువ. గతంలో 10 దేశాలు పాల్గొన్న టోర్నీలో 7,958,077 డాలర్ల ప్రైజ్ మనీ ఉండేది. ఇప్పుడు జట్ల సంఖ్య 12కి పెరగడంతో బహుమతి మొత్తాన్ని కూడా ఐసీసీ భారీగా పెంచింది. క్రికెట్ రంగంలో మహిళా అథ్లెట్ల ప్రభావం పెరుగుతోందని, అందుకే పెట్టుబడులను కూడా అదే స్థాయిలో పెంచుతున్నామని ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ మెగా టోర్నీలో ట్రోఫీని ముద్దాడే జట్టుకు భారీ నగదు బహుమతి దక్కనుంది. విజేతగా నిలిచిన టీమ్ 2,340,000 డాలర్ల (సుమారు రూ. 19.5 కోట్లు) ప్రైజ్ మనీని సొంతం చేసుకుంటుంది. అలాగే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 1,170,000 డాలర్లు (సుమారు రూ. 9.7 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్‌లో ఓడిపోయిన రెండు జట్లకు చెరో 675,000 డాలర్లు (సుమారు రూ. 5.6 కోట్లు) దక్కుతాయి. ప్రతి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ గెలిస్తే అదనంగా 31,154 డాలర్లు (సుమారు రూ. 26 లక్షలు) ఇస్తారు. టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు కనీసం రూ. 2 కోట్ల ప్రైజ్ మనీని ఐసీసీ గ్యారెంటీ ఇచ్చింది. ఐసీసీ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు మహిళా క్రికెట్ ఎదుగుదలకు ఎంతో అవసరం. ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా మరికొంత మంది యువతులకు ఈ క్రీడ వైపు వచ్చేలా ప్రోత్సహించవచ్చు. మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో మొదటిసారిగా 12 జట్లు తలపడబోతున్నాయి. గతంలో కేవలం 10 జట్లు మాత్రమే మెగా టోర్నీలో పోటీ పడేవి. జట్ల సంఖ్య పెరగడం వల్ల టోర్నీ మరింత రసవత్తరంగా మారనుంది. ఆతిథ్య దేశం ఇంగ్లాండ్‌తో పాటు శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా అలాగే వెస్టిండీస్ జట్లు ఈ పోరులో నిలవనున్నాయి. మొత్తం 24 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో 7 వేదికల్లో 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఇది మహిళల క్రికెట్‌ను మరింత గ్లోబల్ స్పోర్ట్‌గా మార్చడానికి దోహదపడుతుందని ఐసీసీ భావిస్తోంది. వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటనతో పాటే ఐసీసీ ట్రోఫీ టూర్ కూడా వైభవంగా మొదలైంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA

## మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల


పపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని



హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## కండలు పెంచి..కొత్త లుక్‌లో ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434